# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ఆఫ్ఘనిస్థాన్‌లో పార్లమెంట్ నిర్మాణానికి భారత్ సహాయం చేస్తోంది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) దీన్ని కాబూల్‌లో నిర్మిస్తున్నారు

బి) దీని వ్యయం రూ. 969 కోట్లు

సి) దీని ఎగువసభ మెష్రానో జిర్గా

డి) దిగువ సభ వొలేసి జిర్గా

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

**2.** నరేంద్ర మోదీ 2016, జనవరి 11న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మరు భారత్, సరు భారత్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముంబయిలోని రత్నత్రాయి ట్రస్ట్‌కు చెందిన సాహిత్య సత్కార్ సమితి నిర్వహించింది. అయితే ఈ పుస్తక రచయిత ఎవరు?

1) శ్రీ రవిశంకర్ 2) బాబా రామ్‌దేవ్

3) జైన్ ఆచార్య రత్న సుందర్ 4) జయేంద్ర సరస్వతి

**3.** 2016, జనవరి 20న కేంద్ర మంత్రి వర్గం 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'కు ఆమోదం తెలిపింది. దీనిలో ఖరీఫ్ పంటలకు 2%, రబీ పంటలకు 1.5% ప్రీమియంగా నిర్దేశించారు. అయితే వాణిజ్య పండ్ల తోటలకు రైతులు ఎంత శాతం ప్రీమియం చెల్లించాలి?

1) 5 2) 6 3) 7 4) 8

**4.** 2015 సంవత్సరానికి ప్రపంచ దేశాల అవినీతి సూచీలో భారత్ 76వ ర్యాంకు పొందింది. అయితే కిందివాటిలో సరైంది?

1) అమెరికాకు సంబంధించిన ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ సూచీని విడుదల చేసింది.

2) ఈ సూచీలో ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉంది.

3) ఈ సూచీలో భారత్ 38 స్కోరు సాధించింది.

4) ఈ సూచీలో అమెరికా రెండోస్థానంలో ఉంది.

**5.** భారత్‌లో ఇటీవల నదీ సమాచార వ్యవస్థను కేంద్ర ఉపరితల రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ 2016, జనవరి 8వ తేదీన ప్రారంభించారు. మొదటి దశలో గంగా నదిపై ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతం వరకు విస్తరిస్తున్నారు.

1) హాజీపూర్ – హాల్దియా 2) హాల్దియా – ఫరక్కా

3) అలహాబాద్ – లఖ్‌నవూ 4) అలహాబాద్ – కోల్‌కతా

**6.** 2016, ఫిబ్రవరి 2 నాటికి 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అయితే కిందివాటిలో దీని గురించి సరికానిది?

ఎ) 2006, ఫిబ్రవరిలో అనంతపురంలోని తాడిపత్రిలో ప్రారంభించారు.

బి) ఏడాదిలో కనీసం 100 రోజులు పని కల్పించడం దీని ఉద్దేశం.

సి) 2016 – 17 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 38,500 కోట్లు కేటాయించారు.

డి) 2015 – 16లో ఒక కుటుంబానికి ఉపాధి లభించిన సగటు రోజులు 30.

1) ఎ, బి 2) సి, డి 3) ఎ, డి 4) బి, సి



www.eenadupratibha.net

**7.** 2016, ఫిబ్రవరి 17న (బుధవారం) కృష్ణబిలాల అధ్యయనం కోసం జపాన్ రోదసిలోకి ఒక గ్రహాన్ని ప్రయోగించింది. అయితే దీని గురించి కిందివాటిలో సరికానిది?

1) ఆస్ట్రో – H అనే ఉపగ్రహాన్ని పంపించారు.

2) బైకనూరు కాస్మోడ్రోమ్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించారు.

3) H – 2A అనే రాకెట్ ద్వారా ప్రయోగించారు.

4) పైవన్నీ

**8.** 2016, ఫిబ్రవరి 27న అమ్మఫోన్ పేరిట తమిళనాడు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించింది. దాని లక్ష్యం?

1) వికలాంగ మహిళలకు స్మార్ట్ ఫోన్ అందించడం

2) సాంకేతిక విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ అందించడం

3) స్వయం సహాయక బృందాలకు స్మార్ట్ ఫోన్ అందించడం

4) పేద మహిళలు అందరికీ స్మార్ట్‌ఫోన్ అందించడం

**9.** 2016, ఫిబ్రవరి 2న కేరళలో గ్లోబల్ ఆయుర్వేద ఫెస్టివల్‌ను ఎవరు ప్రారంభించారు?

1) ప్రణబ్ ముఖర్జీ  2) నరేంద్ర మోదీ

3) రోశయ్య  4) హమీద్ అన్సారీ

**10.** అంతరిక్షంలో కృష్ణ బిలాలపై పరిశోధన చేయడానికి జపాన్ పంపిన ఉపగ్రహం?

1) ఆస్ట్రో – L  2) ఆస్ట్రో – H

3) ఆస్ట్రో – M  4) ఆస్ట్రో – N

**11.** 2015 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు అలనాటి ప్రముఖ బాలీవుడ్ నటుడు, దర్శకుడు, మనోజ్ కుమార్ ఎంపికయ్యారు. ఈయనను 47వ ఫాల్కే అవార్డుకు ఎంపిక చేసినట్లు 2016, మార్చి 4న ప్రకటించారు. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈయన జన్మస్థలం అబోటాబాద్ ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది

2) ఈయన అసలు పేరు హరికృష్ణ గిరి గోస్వామి.

3) అవార్డు కింద స్వర్ణకమలం, 10 లక్షల రూపాయల నగదు ఇస్తారు.

4) భారత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ఇస్తుంది.

**12.** 2016, మార్చి 15న మదర్ థెరిస్సాకు సెయింట్ హుడ్ ప్రకటించేందుకు వాటికన్ సిటీ ఆమోదం తెలిపింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) ఆమె జన్మ స్థలం ఇటలీ.

2) ఆమెకు 1978లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.

3) ఆమె మరణించిన 19 సంవత్సరాలకు సెయింట్ హుడ్ హోదా ప్రకటించారు.

4) సెయింట్‌గా ప్రకటించడానికి మూడు అద్భుతాలు జరిగాయి.

**13.** ఈ-మెయిల్ సృష్టికర్త రేటామ్లిన్సన్ 2016, మార్చి 5న మరణించారు. 1971లో ఈయన ఈ–మెయిల్ సందేశాలను కనుక్కున్నారు. అయితే ఈయన రూపొందించిన ఈ-మెయిల్ మొదటిసారిగా ఏ దేశ ప్రభుత్వ కంప్యూటర్ వ్యవస్థలో ఉపయోగించారు?

1) అమెరికా  2) ఇంగ్లండ్  3) స్వీడన్  4) జర్మనీ

**14.** సార్వజనీన ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి జె.పి. నడ్డా 2016, మార్చి 26న రోటా వైరస్ వ్యాక్సిన్‌ను భువనేశ్వర్‌లో ఆవిష్కరించారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఉదరకోశ వ్యాధి తీవ్రంగా ప్రబలడానికి రోటా వైరస్ కారణం.

2) రోటా వైరస్ వల్ల ప్రతి సంవత్సరం దాదాపు లక్షమంది శిశువులు మరణిస్తున్నారు.

3) తొలిదశలో ప్రవేశపెట్టిన 4 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది.

4) భారత్‌లో సార్వజనీన ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని 1985లో ప్రారంభించారు.

**15.** భారత్‌లో రోటా వైరస్‌కు విరుగుడుగా 'రోటావాక్' అనే వ్యాక్సిన్‌ను మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు?

1) ఆంధ్రప్రదేశ్ 2) హరియాణా 3) హిమాచల్‌ప్రదేశ్ 4) ఒడిశా

**16.** జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న నిర్వహిస్తారు. దీని సందర్భంగా విడుదల చేసిన పుస్తకం పేరేంటి?

1) ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా – రిఫార్మ్ టు ట్రాన్స్‌ఫార్మ్

2) ఎ జర్నీ సోఫార్

3) ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా, రీక్రియేటింగ్ ఎక్సలెన్స్

4) ఏదీకాదు

**17.** పేదరిక నిర్మూలనపై పశ్చిమ, ఈశాన్య ప్రాంత రాష్ట్రాలు; కేంద్ర పాలిత ప్రాంతాల నీతి ఆయోగ్ ప్రాంతీయ సమావేశం 2016, ఏప్రిల్ 22న ఎక్కడ జరిగింది?

1) జయపుర 2) గువాహటి 3) కోల్‌కతా 4) న్యూదిల్లీ

**18.** భారత ప్రాంతీయ దిక్సూచీ వ్యవస్థ కోసం 7వ IRNSS – 1Gని ఇస్రో 2016, ఏప్రిల్ 28న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. 2016 చివరి నాటికి ప్రాంతీయ దిక్సూచి సేవలు అందుబాటులోకి వస్తాయి. దీనికి 'నావిక్' అని పేరు పెట్టారు. నావిక్ అంటే....

1) నేషనల్ హోల్ ఐడింటిఫికేషన్ 2) నావిగేషన్ వింగ్ కో ఆపరేషన్

3) నావిగేషన్ ఇండియన్ కన్సలేషన్ 4) నావిగేషన్ విత్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్

**19.** కింది దిక్సూచీ వ్యవస్థలను జతపరచండి.

| | |
|---|---|
| 1) అమెరికా | ఎ) క్వాసీ జెనిత్ |
| 2) చైనా | బి) GPS |
| 3) జపాన్ | సి) బేయ్‌డోవ్ |
| 4) EU | డి) గెలీలియో |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

3) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి 4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**20.** ఇటీవల మరణించిన కల్పాకంలోని మద్రాసు అణు విద్యుత్ కేంద్రం మొదటి ప్రాజెక్ట్ డైరెక్టరు?

1) మైనేని హరిప్రసాద్ రావు 2) యరపతినేని వీరయ్య చౌదరి

3) మాకినే పెదరాజయ్య 4) ఎం.కె. రెడ్డి

**21.** అత్యాధునికంగా అభివృద్ధి చేసిన ఆకాశం నుంచి ఆకాశానికి ప్రయోగించే ఏ క్షిపణిని మే 16న ఒడిశాలోని అబ్దుల్ కలాం దీవి నుంచి ప్రయోగించారు?

1) ఆకాశ్ 2) త్రిశూల్ 3) అశ్విన్ 4) బ్రహ్మోస్ – 2

**22.** 2016, మే 29న బెంగళూరు చినస్వామి స్టేడియంలో జరిగిన IPL – 9 ఫైనల్లో గెలిచి సన్‌రైజర్స్ విజేతగా ఆవిర్భవించింది. దీని గురించి కిందివాటిలో సరికానిది-

1) ఫైనల్లో సన్‌రైజర్స్ RCB జట్టుపై గెలిచింది.

2) ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు విరాట్ దక్కించుకున్నాడు.

3) హైదరాబాద్ ఫ్రాంచైజీ కప్పు గెలవడం ఇది రెండో సారి.

4) IPL – 9లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్నది డివిలియర్స్

**23.** దక్షిణ కొరియాకు చెందిన రచయిత్రి హన్ కాంగ్‌కు మ్యాన్ బుకర్ ప్రైజ్ 2016 బహుమతి దక్కింది. 2016, మే 17న దీన్ని ప్రకటించారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది-

ఎ) 'ది వెజ్‌టేరియన్' అనే నవలకు ఈ అవార్డు లభించింది.

బి) ఈ ప్రైజ్‌మనీ 50 వేల డాలర్లు, ఈ అవార్డును 1969 నుంచి ఇస్తున్నారు.

సి) ఆంగ్లం, ఇతర భాషల్లో కూడా రచనలు చేసిన వారికి ఈ అవార్డు ఇస్తారు.

డి) కామన్వెల్త్, ఐర్లాండ్, జింబాబ్వే దేశాల్లో రచయితలకు కూడా ఈ అవార్డు ఇస్తారు.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**24.** 2016, మేలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బీరేంద్ర సింగ్ లోక్‌సభకు ఇచ్చిన నివేదికలో కిందివాటిలో అసత్యమైంది?

1) 10 రాష్ట్రాల్లో, 256 జిల్లాల్లో, 33 కోట్లమంది కరవు బారిన పడ్డారు.

2) దేశవ్యాప్తంగా 313 జిల్లాలు కరవు బారిన పడ్డాయి.

3) దేశంలోని 91 జలాశయాలు వాటి పూర్తి సామర్థ్యంలో 19 శాతం అడుగంటాయి.

4) పైవన్నీ సరైనవే

**25.** ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల సంఘం దేశంలోనే తొలిసారిగా 2016, మేలో ఏ ప్రాంత ఎన్నికల్లో 'మేఘదూత' పేరుతో పోస్టు కార్డులను పంపిణీ చేసింది?

1) పశ్చిమ బంగా 2) అసోం 3) తమిళనాడు 4) పుదుచ్చేరి

**26.** 2016, జూన్ 21న ఆవిష్కరించిన ప్రపంచంలో అత్యంత సామర్థ్యం ఉన్న సూపర్ కంప్యూటర్ 'సన్‌వే తైహూలైట్'. అయితే దీని సామర్థ్యం ఎన్ని పెటా ఫ్లాప్‌లు?

1) 124.5 2) 142.5 3) 154.2 4) 152.4

**27.** క్షిపణి పరిజ్ఞాన నియంత్రణ వ్యవస్థలో పూర్తిస్థాయి సభ్యదేశంగా భారత్ 2016, జూన్ 27న చేరింది. అయితే దీని గురించి కిందివాటిలో సరైంది ఏది?

1) MTCR ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది.

2) భారత్ చేరికతో MTCR సభ్య దేశాల సంఖ్య 30కి చేరింది.

3) 1989లో MTCR ను ఏర్పాటు చేశారు.

4) ఈ సభ్యదేశాలు 200 కిలోలు, అంతకంటే తక్కువ పేలోడ్‌ను మోసుకెళ్లే క్షిపణులపై నియంత్రణ పాటిస్తాయి.

**28.** ప్రపంచ శాంతి సూచీ (Global Peace India – GPI) 2016, జూన్ 8న విడుదలైంది. దీనిలో భారత్ 14వ స్థానంలో నిలిచింది. అయితే దీని గురించి కిందివాటిలో సరికానిది?

1) ప్రపంచ ఆర్థిక శాంతి అధ్యయన సంస్థ ఈ నివేదికను విడుదల చేసింది.

2) 163 దేశాల్లో శాంతియుత పరిస్థితులపై సర్వే నిర్వహించారు.

3) ఈ సూచీలో డెన్మార్క్ మొదటి స్థానం, సిరియా చివరి స్థానంలో ఉన్నాయి.

4) హింసాత్మక ఘటనల కారణంగా 2015లో భారత ఆర్థిక రంగం పై రూ. 46 లక్షల కోట్ల మేర ప్రభావం పడిందని నివేదిక పేర్కొంది.

**29.** 2016 జూన్ 4, 5 తేదీల్లో ప్రధాని మోదీ ఖతార్‌లో పర్యటించారు. ఖతార్ రాజు షేక్ తమీమ్ బిన్‌తో సమావేశమై, అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేశారు. అయితే భారత్ దిగుమతి చేసుకుంటున్న సహజవాయువులో ఎంత శాతం ఖతార్ నుంచి వస్తుంది?

1) 35% 2) 45% 3) 55% 4) 65%

**30.** 2016, జూన్ 17న స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ రూపొందించిన తొలి శిక్షణా విమానం హిందుస్థాన్ టర్బోట్రైనర్ లాంఛనంగా మొదటిసారి గగన విహారం చేసింది. కేంద్ర రక్షణ మంత్రి మనోహర్ పారికర్ ఆధ్వర్యంలో ఇది ఎక్కడ జరిగింది?

1) ఒడిశాలోని చాందీపూర్ ఐటీఆర్‌లో

2) సతీష్ ధావన్ స్పేస్ సెంటర్

3) బెంగళూరు

4) న్యూదిల్లీ

**31.** మొబైల్‌లోని ఇంటర్నెట్ వేగాన్ని లెక్కించడానికి TRAI (Telecom Regulatory Authority of India) 'My Speed' అనే అప్లికేషన్‌ను ఎప్పుడు ప్రారంభించింది?

1) 2016, జులై 16 2) 2016, జులై 8 3) 2016, జులై 6 4) 2016 జులై 4

**32.** ఇటీవల 2016, జులైలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌కు ఏ అవార్డు లభించింది?

1) ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ అవార్డు 2) బి.సి.రాయ్ అవార్డు

3) కార్బి అవార్డు 4) గ్రేట్ ఇమ్మిగ్రంట్స్ అవార్డు

**33.** 2016, జులై 6న జరిగిన కేంద్రమంత్రి వర్గ పునర్‌వ్యవస్థీకరణకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) రవిశంకర్ ప్రసాద్ | ( ) | ఎ) సమాచార, ప్రసార |
| 2) అనంత్ కుమార్ | ( ) | బి) చేనేత జౌళి |
| 3) స్మృతి ఇరానీ | ( ) | సి) న్యాయశాఖ |
| 4) వెంకయ్య నాయుడు | ( ) | డి) పార్లమెంటరీ వ్యవహారాలు |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

3) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ 4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**34.** 2016, జులై 5న హైకోర్టుల పేర్లు (అన్నీకాదు) మార్చేందుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. కిందివాటిలో ఏ హైకోర్టు పేరు మార్చలేదు?

1) ముంబయి 2) చెన్నై 3) కోల్‌కతా 4) దిల్లీ

**35.** కేంద్ర ప్రభుత్వం రూ. 500, రూ. 1000 నోట్లు రద్దుచేస్తూ ఎప్పుడు ప్రకటన జారీ చేసింది?

1) 2016, నవంబరు 8 2) 2016, డిసెంబరు 8

3) 2016, నవంబరు 18 4) 2016, డిసెంబరు 18

**36.** 2016, ఆగస్టు 5న భారత రైల్వే వ్యవస్థపై రైల్వే మంత్రి సురేష్ ప్రభు ప్రత్యేక గీతాన్ని (రైల్ గీత్) విడుదల చేశారు. దీని గురించి కిందివాటిలో సరికానిది-

1) ఈ గీతాన్ని సంగీత దర్శకుడు శరవణ్ స్వరపరిచారు.

2) గీతం నిడివి 5 నిమిషాలు.

3) దీన్ని ఉదిత్ నారాయణ, కవితా కృష్ణమూర్తి ఆలపించారు.

4) ఏదీకాదు

**37.** 2016, ఆగస్టు 15న జరిగిన 70వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) '70 సాల్ ఆజాదీ – జరయాద్ కరో కుర్బానీ' పేరిట చేపట్టిన 15 రోజుల ప్రచార కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఛాబ్రలో ప్రారంభించారు.

2) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా 'భారత్ పర్వ్' ఉత్సవాలను 7 రోజుల పాటు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో న్యూదిల్లీలో నిర్వహించారు.

3) స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధుల కుటుంబాలకు ఇస్తున్న పెన్షన్‌ను రూ. 5000కు పెంచారు.

4) ఏదీకాదు.

**38.** 2016, ఆగస్టు 10న తమిళనాడులోని కుడంకుళం అణువిద్యుత్ కేంద్రాన్ని ప్రధాని జాతికి అంకితమిచ్చారు. దీని గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) దీన్ని రష్యా సాంకేతిక సహకారంతో నిర్మించారు.

2) దీని నిర్మాణ ఒప్పందం మీద సంతకం చేసిన భారత ప్రధాని రాజీవ్ గాంధీ.

3) దీని భద్రతా అంశాల పరిశీలనకు నియమించిన కమిటీకి అధ్యక్షుడు ఎస్. సుబ్రమణియన్.

4) ఇది దేశంలో తొలి ప్రెజరైజ్డ్ వాటర్ రియాక్టర్.

**39.** 2016, ఆగస్టు 24న అద్దె గర్భం (సరోగసి) నియంత్రణ బిల్లు – 2016ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) అద్దె గర్భం ద్వారా పుట్టిన పిల్లలకు ఆస్తిపై సంపూర్ణ హక్కు ఉంటుంది.

2) సహజీవనం చేసే దంపతులకు ఈ అవకాశం ఉంటుంది.

3) అద్దె గర్భం ద్వారా సంతానాన్ని కోరుకునే మహిళ వయసు 23 – 50 ఏళ్లు ఉండాలి.

4) పైవన్నీ సరైనవే

**40.** పిల్లలకు తల్లిపాలు పట్టడాన్ని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జె.పి. నడ్డా 2016, ఆగస్టు 5న ప్రారంభించారు. దీని గురించి కిందివాటిలో సరైంది ఏది?

1) దీని పేరు మదర్స్ అబ్సల్యూట్ అఫెక్షన్ – (MAA)

2) యునిసెఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

3) ఈ కార్యక్రమానికి మాధురీ దీక్షిత్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు.

4) పైవన్నీ సరైనవే

**41.** యూపీఎస్సీ నూతన ఛైర్మన్‌గా 2016, సెప్టెంబరులో అల్కా సిరోహి నియమితులయ్యారు. ఆమె ఏ రాష్ట్ర కేడర్‌కు చెందినవారు?

1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) గుజరాత్ 4) రాజస్థాన్

**42.** భారత్‌లో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకు ఐసీఐసీఐ బ్యాంకింగ్ సేవల నిమిత్తం 2016, సెప్టెంబరు 8న సాఫ్ట్‌వేర్ రోబోటిక్స్‌ను ఎక్కడ ప్రవేశపెట్టింది?

1) దిల్లీ 2) ముంబయి 3) కోల్‌కతా 4) చెన్నై

**43.** 2016, సెప్టెంబరు 5న శ్రీలంకను మలేరియా రహిత దేశంగా WHO ప్రకటించింది. అయితే చివరిసారిగా అక్కడ మలేరియా కేసులు ఎప్పుడు నమోదయ్యాయి?

1) 2012 2) 2013 3) 2014 4) 2015

**44.** 2016, సెప్టెంబరులో తృణమూల్ కాంగ్రెస్ జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన వాటిలో 7వది. దీని ఎన్నికల గుర్తు గడ్డిపూలు. అయితే ఈ పార్టీ కిందివాటిలో ఏ రాష్ట్రంలో లేదు?

1) మణిపూర్ 2) త్రిపుర 3) అరుణాచల్ ప్రదేశ్ 4) అసోం

**45.** వరి మడుల్లో ఉత్పత్తి అయ్యే ఏ వాయువు గ్లోబల్ వార్మింగ్‌కు కారణమవుతుంది?

1) క్లోరిన్ 2) హైడ్రోజన్

3) సల్ఫైట్ 4) మీథేన్

**46.** ఏ రాష్ట్రం ఏర్పాటై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ఏడాదిపాటు జరిగే ఉత్సవాలు ప్రారంభించారు?

1) హరియాణా 2) ఆంధ్రప్రదేశ్

3) తమిళనాడు 4) బిహార్

**47.** గ్రాంట్ థార్న్‌టన్ ఇంటర్నేషనల్ బిజినెస్ నివేదిక ప్రకారం వ్యాపార ఆశావాహ సూచీలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 5వ 2) 3వ 3) 2వ 4) 1వ

**48.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ నగరంలో విదేశీ తపాలా కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది?

1) అనంతపురం 2) విజయవాడ

3) కాకినాడ 4) అమరావతి

**49.** కాబూల్‌లో భారత ఎంబసీ మీద బాంబు దాడి ఎప్పుడు జరిగింది?

1) 2008 2) 2009 3) 2010 4) 2011

**50.** ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను ఏ కమిటీ నివేదిక ఆధారంగా ప్రవేశపెట్టారు?

1) బట్లర్ కమిటీ 2) హర్టాగ్ కమిటీ

3) మడిమాన్ కమిటీ 4) విలియం ఆక్‌వర్త్ కమిటీ

**51.** ప్రాథమిక హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) మేనకా గాంధీ కేసు – విదేశాల్లో సంచరిస్తున్నప్పుడు కూడా వాక్, భావ ప్రకటనా స్వాతంత్ర్యం లభిస్తుంది.

2) బిజయ్ ఇమ్మాన్యుయేల్ కేసు – జాతీయ గీతాన్ని పాడాలని ఏ వ్యక్తినీ ఒత్తిడి చేయరాదు.

3) టాటా ప్రెస్ కేసు – ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించాలి.

4) మురళీ దేవరా కేసు – బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడాన్ని నిషేధించడం సమర్థనీయమే.

**52.** ప్రజా జీవనాన్ని అస్తవ్యస్థం చేసే సమ్మెలు/ బంద్‌ల గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు సంబంధించి సరికానిది ఏది?

1) ప్రకాష్ కారత్ CPI(M) కేసు – పరిమితులతో కూడిన సమ్మె నిర్వహించుకోవచ్చు.

2) భరత్‌కుమార్ కేసు – బంద్‌లు రాజ్యాంగ విరుద్ధం.

3) కెప్టెన్ హరీష్ ఉప్పల్ కేసు – లాయర్లకు సమ్మెచేసే హక్కు లేదు.

4) టి. కె. రంగరాజన్ కేసు – ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేయడం రాజ్యాంగ విరుద్ధం.

**53.** ఆర్టికల్ – 19(డి) ప్రకారం సంచార స్వేచ్ఛకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులో సరికానిది ఏది?

1) కౌసల్య వర్సెస్ ఉత్తర్‌ప్రదేశ్ కేసు – వేశ్యల సంచారంపై పరిమితులు విధించడం సమంజసమే.

2) డాక్టర్ నీలిమ వర్సెస్ మహారాష్ట్ర – ఇష్టమైన ప్రాంతంలో సంచరిస్తూ వైద్యం చేయడం సమంజసమే.

3) లూసీ ఆర్.డి. సుజా వర్సెస్ గోవా – ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సంచార స్వేచ్ఛపై పరిమితులు విధించడం సమర్థనీయమే.

4) అజయ్ కామా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా – ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి మాత్రమే సంచరించాలనడం సమర్థనీయమే.

**54.** ఆర్టికల్ – 19(g) ప్రకారం ప్రతి భారతీయుడు తనకు ఇష్టమైన వృత్తిని స్వీకరించి ఆదాయాన్ని పొందొచ్చు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుల్లో సరికానిది ఏది?

1) బి.ఆర్. ఎంటర్ ప్రైజెస్ వర్సెస్ ఉత్తర్‌ప్రదేశ్ – లాటరీ నిర్వహణపై పరిమితులు విధించడం సమర్థనీయమే.

2) లఖన్ లాల్ వర్సెస్ ఒడిశా – మత్తుపదార్థాల వ్యాపారం నిర్వహించడం ప్రాథమిక హక్కు కాదు.

3) సోదన్ సింగ్ వర్సెస్ న్యూఢిల్లీ మున్సిపల్ కమిటీ – క్రమబద్ధీకరించిన రహదార్లు, కాలిబాటలపై, వీధుల్లో తిరుగుతూ వ్యాపారం చేయడం సమర్థనీయమే.

4) చింతామణి రావు వర్సెస్ మధ్యప్రదేశ్ – బీడీ కంపెనీల్లో బీడీ కార్మికుల లభ్యత కోసం వ్యవసాయ కూలీ పనిని నిషేధించడం సమర్థనీయమే.

**55.** స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కుకు సంబంధించి కిందివాటిలో సరికానిదిఏది-

1) ఆర్టికల్ – 19 (1) (a) – వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం

2) ఆర్టికల్ – 19 (1) (b) – సిక్కు మతస్థులు కృపాణం అనే కత్తిని ధరించి సమావేశాలకు హాజరు కావచ్చు

3) ఆర్టికల్ – 19 (1) (c) – భారతీయులు తమ కోరికల సాధనకు సంఘాలుగా ఏర్పడవచ్చు

4) ఆర్టికల్ – 19 (1) (e) – ఆస్తిని క్రమపద్ధతిలో మాత్రమే సంపాదించుకోవచ్చు

**56.** ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు నిబంధన 32 ప్రకారం రాజ్యాంగ పరిహారపు హక్కుకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) 32వ నిబంధన ప్రకారం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు.

2) 226వ నిబంధన ప్రకారం రాష్ట్ర సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు.

3) 235వ నిబంధన ప్రకారం జిల్లా సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు.

4) రాజ్యాంగ పరిహారపు హక్కు 'రాజ్యాంగానికి ఆత్మ' లాంటిది అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారు.

**57.** ప్రాథమిక హక్కులకు సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) సాధారణ చట్టాల కంటే ప్రాథమిక హక్కులు అత్యున్నతమైనవి.

2) ప్రాథమిక హక్కులపై కొన్ని సందర్భాల్లో ఆంక్షలు విధించవచ్చు.

3) ప్రాథమిక హక్కులు న్యాయ సంబంధమైనవి. వాటిని న్యాయస్థానాల ద్వారా సాధించుకోవచ్చు.

4) ప్రాథమిక హక్కుల్లో కొన్నింటిని రష్యా నుంచి గ్రహించారు.

**58.** ప్రాథమిక హక్కుల ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) స్వతంత్ర్య న్యాయ వ్యవస్థను కాపాడటం.

2) సాంఘిక సమానత్వాన్ని సాధించడం.

3) వ్యక్తి స్వేచ్ఛను పెంపొందించడం.

4) పై అన్నింటినీ కల్పించడం కోసం

**59.** స్వాతంత్ర్యపు హక్కును ఏ సందర్భంలో నియంత్రించవచ్చు?

1) దేశ ప్రయోజనాల దృష్ట్యా

2) విదేశాలతో స్నేహ సంబంధాల విషయంలో

3) ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయంలో

4) పై అన్నీ సందర్భాల్లో నియంత్రణలు విధించవచ్చు.

**60.** స్వాతంత్ర్యపు హక్కు – నిబంధన 19లో తొలగించిన అంశం ఏది?

1) ఆస్తిని సంపాదించుకోవచ్చు, త్యజించే హక్కు – 19(1)

2) ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశమవడం – 19(1)

3) దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు – 19(1)(e)

4) నచ్చిన వృత్తి, వ్యాపారాల్లో స్వేచ్ఛ – 19 (1)(g)

**61.** రాష్ట్రపతి ఎన్నిక ప్రారంభమైన తర్వాత ఆ ప్రక్రియలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోరాదని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) ఎన్.బి. ఖరే – కేంద్ర ఎన్నికల సంఘం     2) బి.ఎస్. ఛేద్రి – కేంద్ర ఎన్నికల సంఘం

3) ఆర్.పి. మీనన్ – కేంద్ర ఎన్నికల సంఘం     4) ఎ.కె. ఘోష్ – కేంద్ర ఎన్నికల సంఘం

**62.** రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి అధికారంపై వ్యాఖ్యానిస్తూ "మనదేశం సాధారణ పరిస్థితుల్లో సమాఖ్యగా, అసాధారణ పరిస్థితుల్లో ఏక కేంద్రంగా వ్యవహరిస్తుంది" అని ఎవరు చెప్పారు?

1) కె.టి. షా     2) కె.ఎం. మున్షీ     3) బి.ఆర్. అంబేడ్కర్     4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**63.** ఆర్టికల్ – 356 ప్రకారం రాష్ట్రపతి విధించే రాష్ట్రపతి పాలనను న్యాయ సమీక్షకు గురిచేయవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) ఎస్.ఆర్. బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

2) షందాసాని వర్సెస్ పంజాబ్

3) అరుణారాయ్ వర్సెస్ హరియాణా

4) కన్నన్ వర్సెస్ తమిళనాడు

**64.** ఆర్టికల్ – 356పై ఉన్న వ్యాఖ్యానాలు – వ్యాఖ్యతలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) 'ఆర్టికల్ – 356 రాష్ట్ర ప్రభుత్వాలు పాలిట చావు ఉత్తర్వు' – బి.ఆర్. అంబేడ్కర్

2) 'ఆర్టికల్ – 356 మన సమాఖ్య వ్యవస్థకు చేటు లాంటిది' – ఎం.ఎస్. కుంబ్రు

3) 'ఆర్టికల్ – 356 మృతాక్షరం లాంటిది' – బి.ఆర్. అంబేడ్కర్

4) 'ఆర్టికల్ – 356 ఆవశ్యమైన చెడు లాంటిది' – కె.టి. షా

**65.** జస్టిస్ వి.ఆర్. కృష్ణ అయ్యర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ ఏ కేసు సందర్భంగా కేంద్రమంత్రి మండలి సలహాలు, సూచనల మేరకే రాష్ట్రపతి వ్యవహరించాలని సుప్రీంకోర్టు పేర్కొంది?

1) షంషేర్ సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

2) రణదేవ్ సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

3) ఖలీద్ ముజీబ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

4) ఛటర్జీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

**66.** ఎవరు వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం మూలంగా వాహనాలపై రెడ్‌లైట్స్ వాడకాన్ని రాజరిక మనస్తత్వానికి నిదర్శనంగా పేర్కొంటూ, వాటి వాడకంపై పరిమితులు విధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది?

1) అభయ్ సింగ్     2) మేనకా గాంధీ     3) హెచ్.ఆర్. ఖన్నా     4) బి.కె. ప్రఫుల్ల

**67.** కింద పేర్కొన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల్లో ఎవరు జాతీయ మానవ హక్కుల ఛైర్మన్‌గా పని చేయలేదు?

1) ఆర్.సి లహోటి     2) రాజేంద్రబాబు     3) ఎ.ఎస్. ఆనంద్     4) వెంకటాచలయ్య

**68.** 2013, సెప్టెంబరు 26న సుప్రీంకోర్టుకు పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిర్దేశించిన నూతన పిన్‌కోడ్ నెంబర్ ఏది?

1) 110102  2) 110201  3) 110101  4) 120101

**69.** న్యాయస్థానాల్లో జడ్జీలను 'యువర్ ఆనర్', 'మైలార్డ్' అని సంబోధించడం తప్పనిసరి కాదని, 'సర్' అని సంబోధించినా సరిపోతుందని పేర్కొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరు?

1) హెచ్.ఎల్. దత్తు  2) ఎస్.ఎ. బాబ్డే

3) హెచ్.ఎల్. దత్తు, ఎస్.ఎ. బాబ్డే  4) కె.జి. బాలకృష్ణన్

**70.** సుప్రీం కోర్టు వెలువరించిన చారిత్రక కేసులకు సంబంధించి కింది ప్రధాన న్యాయమూర్తుల్లో లేనివారెవరు?

1) 1967 గోలక్‌నాథ్ కేసు వర్సెస్ కోకా సుబ్బారావు

2) 1973 కేశవానంద భారతి కేసు వర్సెస్ ఎస్.ఎమ్. సిక్రీ

3) 1960 బెరుబారి కేసు వర్సెస్ బి.పి. సిన్హా

4) 1992 అయోధ్యలో బాబ్రి మసీద్ విధ్వంసం వర్సెస్ రంగనాథ్ మిశ్రా

**71.** 1995, మే 30 తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని నిర్దేశించడం సమంజసమేనని సుప్రీం కోర్టు కింది ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) మహ్మద్ షరీఫ్ వర్సెస్ హరియాణా

2) ఇస్మాయిల్ వర్సెస్ ఉత్తర్ ప్రదేశ్

2) రూపేంద్ర సింగ్ వర్సెస్ పంజాబ్

4) అనుపమా పాల్ వర్సెస్ మధ్యప్రదేశ్

**72.** మండల పరిషత్‌కి సంబంధించి కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) మైనార్టీ వర్గాలకు చెందిన ఒకరిని నామినేట్ చేస్తారు

2) మండల పరిషత్ సమావేశాల నిర్వహణకు కోరం – $\frac{1}{3}$

3) మండల పరిషత్ కనీస ఎమ్‌పీటీసీల సంఖ్య – 7

4) మండల పరిషత్ గరిష్ఠ ఎమ్‌పీటీసీల సంఖ్య – 21

**73.** ఆర్టికల్ – 243(2d) ప్రకారం ఏర్పడిన జిల్లా ప్రణాళికా సంఘానికి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) జిల్లా ప్రణాళికా సంఘంలో మొత్తం సభ్యులు సంఖ్య – 30.

2) జిల్లా ప్రణాళికా సంఘానికి ఆరుగురు సభ్యులు నామినేట్ అవుతారు.

3) జిల్లా ప్రణాళికా సంఘానికి ఛైర్మన్‌గా జిల్లా పరిషత్ ఛైర్మన్, కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు.

4) జిల్లా ప్రణాళికా సంఘం తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతుంది.

**74.** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) పంచాయతీ సంస్థల సామాజిక విధుల అధ్యయనం కోసం 1963లో పురుషోత్తమ్ పాయ్ కమిటీ ఏర్పడింది.

2) జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని ఎం.టి. రాజు కమిటీ సిఫార్సు చేసింది.

3) గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను ప్రజలు పరోక్షంగా ఎన్నుకోవాలని 1971లో నియమించిన సి. నరసింహం కమిటీ సిఫార్సు చేసింది.

4) జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్‌ల నుంచి 'ప్రజా' అనే పదాన్ని తొలగించాలని బి.పి.ఆర్. విఠల్ కమిటీ సూచించింది.

**75.** మధ్యస్థాయి అంచె అయిన పంచాయతీ సమితులకు వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లు ఉన్నాయి. అయితే కిందివాటిలో సరికానిది ఏది?

1) అరుణాచల్‌ప్రదేశ్ – అంచల్ కమిటీ
2) ఉత్తర్‌ప్రదేశ్ – జనపథ్ పంచాయతీ
3) పంజాబ్, హరియాణా – పంచాయతీ సమితి
4) మధ్యప్రదేశ్ – జనపథ్ పంచాయతీ

**76.** కిందివాటిలో లోక్‌సభలు – స్పీకర్‌లకు సంబంధించి సరికానిది ఏది?

1) 10వ లోక్‌సభ – శివరాజ్ పాటిల్
2) 12వ లోక్‌సభ – బాలయోగి
3) 3వ లోక్‌సభ – సర్దార్ హుకుంసింగ్
4) 7వ లోక్‌సభ – నీలం సంజీవ రెడ్డి

**77.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో ఒకరిని 'ప్రొటెం స్పీకర్'గా రాష్ట్రపతి నియమిస్తారు.
2) లోక్‌సభ సభ్యులు 14 రోజుల ముందస్తు నోటీసుతో సాధారణ మెజార్టీ ద్వారా అవిశ్వాస తీర్మానంతో స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను తొలగిస్తారు.
3) పార్లమెంట్ నుంచి ఏర్పడిన 24 స్టాండింగ్ కమిటీల్లో 12 కమిటీలకు ఛైర్మన్‌లను స్పీకర్ నియమిస్తారు.
4) లోక్‌సభలో ఏదైనా బిల్లు విషయంలో బలాబలాలు సమానమైనప్పుడు స్పీకర్ 'కాస్టింగ్ ఓటు'ను వినియోగించుకుంటారు.

**78.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1978లో బ్యాంకింగ్ సర్వీసుల బిల్లు విషయమై ఉభయ సభల సంయుక్త సమావేశం స్పీకర్ కె.ఎస్. హెగ్డే అధ్యక్షతన జరిగింది.
2) 2002లో పోటో బిల్లు విషయంపై ఉభయ సభల సంయుక్త సమావేశం స్పీకర్ పి.ఎం. సయీద్ అధ్యక్షతన జరిగింది.
3) లోక్‌సభ సమావేశాలకు 'అడ్జర్న్' చేసేది రాష్ట్రపతి.
4) ఒక అంశం అవశిష్టాధికారమా? కాదా? అని ధ్రువీకరించేది సుప్రీం కోర్టు.

**79.** కింద పేర్కొన్న లోక్‌సభ పదవీకాలాలకు సంబంధించి సరికానిది ఏది?

1) 4వ లోక్‌సభ – 1967 – 1971
2) 7వ లోక్‌సభ – 1980 – 1985
3) 11వ లోక్‌సభ – 1996 – 1998
4) 8వ లోక్‌సభ – 1984 – 1988

**80.** కింద పేర్కొన్న ఆర్టికల్స్‌కు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 265 – పార్లమెంట్ ఆమోదం ద్వారానే పన్నులు విధించాలి
2) ఆర్టికల్ – 368 – రాజ్యాంగాన్ని సవరించే విధానం
3) ఆర్టికల్ – 266 – కేంద్ర అసంఘటిత నిధి
4) ఆర్టికల్ – 75(3) – కేంద్ర మంత్రి మండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహించడం

**81.** కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆర్టికల్ – 199 – ద్రవ్య బిల్లుల నిర్వచనం
2) ఆర్టికల్ – 200 – గవర్నర్ ఆమోదంతో బిల్లు చట్టంగా మారుతుంది
3) ఆర్టికల్ – 202 – రాష్ట్ర బడ్జెట్
4) ఆర్టికల్ – 203 – రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్

**82.** ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం అమలుకాని రాష్ట్రం ఏది?

1) ఢిల్లీ
2) జమ్మూకశ్మీర్
3) మేఘాలయ
4) ఆంధ్రప్రదేశ్

**83.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1958లో ఏపీలో విధాన పరిషత్ ఏర్పడినప్పుడు దాని ఛైర్మన్ – మాడపాటి హనుమంతరావు

2) 1985లో ఏపీలో విధాన పరిషత్ తొలగించినప్పుడు దాని ఛైర్మన్ – సయ్యద్ ముఖ్‌సిర్ షా

3) 2007లో ఏపీలో విధాన పరిషత్ పునరుద్ధరించినప్పుడు దాని ఛైర్మన్ – చక్రపాణి

4) ప్రస్తుతం ఏపీ విధాన పరిషత్‌కు డిప్యూటీ ఛైర్మన్ – మండలి బుద్ధ ప్రసాద్

**84.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 265 – రాష్ట్ర శాసనసభ చట్టం చేయనిదే రాష్ట్రంలో పన్నులు విధించరాదు.

2) రాష్ట్ర మంత్రిమండలి విధాన పరిషత్‌కు సమష్టి బాధ్యత వహించాలి.

3) విధానసభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లును విధాన పరిషత్ 14 రోజుల్లోగా ఆమోదించాలి.

4) విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా 4 నెలల వరకు నిలువరించగలదు.

**85.** కిందివాటిలో సరికానిది ఏది?

1) ఒక బిల్లు ఆర్థిక బిల్లా? కాదా? అని ధ్రువీకరించేది విధాన సభ స్పీకర్.

2) రాష్ట్ర శాసనసభ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షుడు విధాన సభ స్పీకర్.

3) పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన సభ్యుల అనర్హతలను ప్రకటించేది స్పీకర్, ఛైర్మన్.

4) రాష్ట్రాల్లో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించింది హెచ్.వి. కామత్.

**86.** 1983లో ఇందిరాగాంధీ ప్రభుత్వ నియమించిన రంజిత్ సింగ్ సర్కారియా కమిటీకి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) దీనిలో ఎన్.ఆర్. సేన్, బి. శివరామన్ సభ్యులుగా ఉన్నారు.

2) ఇది మొత్తం 247 సిఫార్సులను చేసింది.

3) నూతన అఖిల భారత సర్వీసులను సిఫార్సు చేసింది.

4) ఆర్టికల్ 356ను రద్దు చేయాలని సిఫార్సు చేసింది.

**87.** కిందివాటిలో మదన్‌మోహన్ పూంచి కమిషన్ సిఫార్సుల్లో లేనిది ఏది?

1) గవర్నర్ల పదవీకాలం నిర్దిష్టంగా 5 సంవత్సరాలు ఉండాలి.

2) అంతర్ రాష్ట్ర కౌన్సిల్‌ను పునర్వ్యవస్థీకరించి సంవత్సరానికి 3 సార్లు సమావేశపర్చాలి.

3) అవశిష్టాధికారాలు రాష్ట్రాలకు బదిలీ చేయాలి.

4) రాష్ట్రపతిని తొలగించిన విధంగానే గవర్నర్‌ను శాసనసభ ద్వారా తొలగించే విధానాన్ని ప్రవేశపెట్టాలి.

**88.** 1977లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రూపొందించిన తీర్మానంలో కిందివాటిలో లేని అంశాన్ని గుర్తించండి.

1) లోక్‌సభతో సమానంగా రాజ్యసభకు కూడా అధికారాన్ని కల్పించాలి.

2) నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయాలి.

3) పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించాలి.

4) అవశిష్టాధికారాలను రాష్ట్రాలకు అప్పగించాలి.

**89.** 2005లో వీరప్ప మొయిలీ నాయకత్వంలో ఏర్పడిన రెండో పరిపాలనా సంస్కరణల సంఘంలో సభ్యులు కానివారెవరు?

1) వి. రామచంద్రన్ 2) జయప్రకాష్ నారాయణ్

3) ప్రణబ్ ముఖర్జీ 4) చరణ్ వోహ్రా

**90.** అంతర్‌రాష్ట్ర నదీ జలాల వివాదానికి సంబంధించి భారత ప్రభుత్వం ఏర్పరిచిన ట్రిబ్యునల్స్‌లో సరికానిది ఏది?

1) నర్మదా నది ట్రిబ్యునల్, 1969
2) కావేరి నది ట్రిబ్యునల్, 1990
3) మహానది ట్రిబ్యునల్, 1991
4) వంశధార నదీ జలాల ట్రిబ్యునల్, 2010

**91.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డును 1953లో ఏర్పాటు చేశారు.
2) కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డులో ఒక ఛైర్మన్, 51 మంది సభ్యులు ఉంటారు.
3) ఈ బోర్డు తొలి అధ్యక్షులు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్.
4) ఈ బోర్డులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు తప్పనిసరి సభ్యులుగా ఉంటారు.

**92.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) గిరిజన ప్రాంతాలకు సంబంధించి స్వయం ప్రతిపత్తి జిల్లాకు ఒక జిల్లా మండలి ఉంటుంది.
2) జిల్లా మండలిలోని సభ్యుల సంఖ్య 30.
3) జిల్లా మండలిలోని 30 మంది సభ్యుల సంఖ్యలో 26 మంది వయోజన ఓటు ద్వారా ఎన్నిక కాగా, నలుగురిని గవర్నరు నామినేట్ చేస్తారు.
4) జిల్లా మండలి సభ్యుల పదవీకాలం 3 సంవత్సరాలు.

**93.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల మంత్రిత్వ శాఖను 1985 – 86లో ఏర్పాటు చేశారు.
2) మన్మోహన్ సింగ్ కాలంలో సంక్షేమ మంత్రిత్వ శాఖను మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్‌గా మార్చారు.
3) 1998లో సంక్షేమ మంత్రిత్వ శాఖను మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్‌గా మార్చారు.
4) 1999లో అక్టోబరులో సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వం నుంచి ట్రైబల్ డెవలప్‌మెంట్ డివిజన్‌ను వేరుచేసి ప్రత్యక్షంగా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్‌ను ఏర్పాటు చేశారు.

**94.** షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ట్రైబల్ సబ్‌ప్లాన్‌ను 1972లో ప్రారంభించారు.
2) ట్రైబల్ సబ్‌ప్లాన్‌ను 1974లో ప్రారంభించారు.
3) ట్రైబల్ సబ్‌ప్లాన్ ప్రస్తుతం 21 రాష్ట్రాలు, అన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమల్లో ఉంది.
4) 1998 – 99లో ఆదివాసీ తెగల కోసం ప్రత్యేక పథకాన్ని ప్రారంభించారు.

**95.** షెడ్యూల్డ్ తెగల ప్రగతికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది

1) ఆదివాసీ తెగల పరిశోధనా సంస్థలను 6వ పంచవర్ష ప్రణాళికా కాలం నుంచి అమలు చేస్తున్నారు.
2) ప్రస్తుతం 16 రాష్ట్రాల్లో ఆదివాసీ తెగల పరిశోధన సంస్థలు ఉన్నాయి.
3) షెడ్యూల్డ్ తెగల బాలబాలికలకు 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో వసతిగృహాలను ఏర్పాటు చేశారు.
4) 1990 – 91 ఆర్థిక సంవత్సరంలో ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పారు.

**96.** ఉమ్మడి జాబితా విషయంలో యూనియన్, రాష్ట్ర చట్టాలకు తగాదా వచ్చినప్పుడు కిందివాటిలో ఏది వర్తిస్తుంది?

1) రాష్ట్రపతి తన ప్రత్యేక అధికారాలతో పరిష్కరిస్తారు.
2) కేంద్ర చట్టమే పై చేయిగా ఉంటుంది.
3) ప్రధానమంత్రి చొరవ తీసుకుని పరిష్కరిస్తారు.
4) సుప్రీంకోర్టు లేదా హైకోర్టు పరిష్కరిస్తాయి.

**97.** మంత్రి మండలి పరిపాలనాధికారిగా ఎవరిని పేర్కొంటారు?

1) రాష్ట్రపతి
2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) మంత్రి మండలి సెక్రటరీ
4) భారత అటార్నీ జనరల్

**98.** ఒక రాష్ట్రంలో విధించిన రాష్ట్రపతి పాలనను అత్యధికంగా ఎంత కాలం విధించవచ్చు?

1) 3 సంవత్సరాలు
2) 6 నెలలు
3) 3 నెలలు
4) ఒక సంవత్సరం

**99.** భారతదేశ పార్లమెంటు ఒక ......

1) సర్వోన్నత న్యాయస్థానం
2) సార్వభౌమత్వం ఉన్న అంగం
3) సార్వభౌమాధికారం లేని అంగం
4) అనధికార అంగం

**100.** రాష్ట్ర విధాన పరిషత్‌కు గవర్నరు ఎన్నోవంతు మంది సభ్యులను నియమిస్తారు?

1) $\frac{1}{6}$ వ వంతు
2) $\frac{1}{3}$ వ వంతు
3) $\frac{1}{4}$ వ వంతు
4) $\frac{1}{5}$ వ వంతు

**101.** భారతదేశంలో ప్రణాళికలు ఏ జాబితాలో ఉన్నాయి?

1) కేంద్ర జాబితా
2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా
4) అవశిష్ట అధికారాల జాబితా

**102.** పిగ్మీ ప్రణాళికలు అని వేటిని పిలుస్తారు?

1) దీర్ఘదర్శి ప్రణాళికలు
2) వార్షిక ప్రణాళికలు
3) భౌతిక ప్రణాళికలు
4) నిరంతర ప్రణాళికలు

**103.** 5వ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ నిధులు కిందివాటిలో వేటికి కేటాయించారు?

1) సాంఘిక సేవలు
2) శక్తి
3) నీటిపారుదల
4) పరిశ్రమలు

**104.** సామ్యవాద రీతి సమాజ స్థాపనే ధ్యేయంగా రూపొందించిన ప్రణాళిక ఏది?

1) 1వ
2) 2వ
3) 3వ
4) అన్నీ

**105.** ప్రస్తుత పంచవర్ష ప్రణాళికాంతానికి పునరుత్పత్తి రేటును ఎంత వరకు తగ్గించాలని నిర్ణయించారు?

1) 3
2) 2.1
3) 1
4) 5

**106.** భారతదేశంలో ప్రస్తుత పారిశ్రామిక తీర్మానం ప్రకారం ప్రభుత్వానికి ఎన్ని పరిశ్రమలను కేటాయించారు?

1) 8
2) 17
3) 12
4) 5

**107.** భారతదేశంలో ప్రస్తుతం లైసెన్స్ పొందాల్సిన పరిశ్రమల సంఖ్య-

1) 18
2) 6
3) 3
4) ఏదీకాదు

**108.** 1991 పారిశ్రామిక తీర్మానం ప్రకారం ప్రభుత్వానికి ఏ పరిశ్రమలను కేటాయించారు?

1) అణుశక్తి
2) ఖనిజనూనె
3) బంగారు గనుల తవ్వకం
4) అన్నీ

www.eenadupratibha.net

**109.** ప్రస్తుతం భారత ఆర్థికవ్యవస్థలో అమల్లో ఉన్న పారిశ్రామిక తీర్మానానికి సంబంధించి సరైంది ఏది?

ఎ) MRTP ని రద్దు చేశారు.

బి) ప్రభుత్వ ప్రాధాన్యం తగ్గింది.

సి) నష్టంలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థల భారాన్ని తగ్గించడం.

డి) అంతర్జాతీయ పోటీ సామర్థ్యాన్ని సాధించడం.

1) సి, డి　2) బి, డి　3) ఎ　4) ఎ, బి, సి, డి

**110.** పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధీకరణ చట్టాన్ని చేసిన సంవత్సరం-

1) 1931　2) 1948　3) 1951　4) 1975

**111.** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాలిక మూలధన ప్రవాహం, అంతర్జాతీయ శ్రామికుల గమనశీలత, విదేశీ సాంకేతిక అంతర్జాతీయ వ్యాపారం లాంటి వాటి ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంఘటితపరచడాన్ని ప్రపంచీకరణ అంటారని ఎవరు అన్నారు?

1) అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ　2) జగదీష్ భగవతి

3) దీపక్ నాయర్　4) అమర్త్యసేన్

**112.** అంతర్జాతీయ వ్యాపారానికి కాపలాదారుడిగా ఎవరిని పేర్కొంటారు?

1) IBRD　2) WTO　3) ASEAN　4) IMF

**113.** భారతదేశంలో ప్రపంచీకరణకు అవరోధాలుగా వేటిని పేర్కొంటారు?

1) నాసిరకం అవస్థాపనా సౌకర్యాలు　2) పురాతన సాంకేతిక పరిజ్ఞానం

3) సామాజిక వ్యతిరేకత　4) అన్నీ

**114.** భారత ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణపై నియమించిన కమిటీ ఏది?

1) రంగరాజన్ 1992　2) జి.వి. రామకృష్ణన్ 1996

3) అరుణ్ జైట్లీ 2016　4) రంగరాజన్ 1992, జి.వి. రామకృష్ణన్ 1996

**115.** విదేశీ మారక ద్రవ్య నియంత్రణకు సంబంధించి భారతదేశంలో మొదటిసారి చట్టం చేసిన సంవత్సరం-

1) 1973　2) 1969　3) 1947　4) 1997

**116.** 12వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి కేటాయించిన పెట్టుబడుల శాతం ఎంత?

1) 20.2%　2) 17.2%　3) 15.2%　4) 14.7%

**117.** ప్రస్తుతం అమల్లో ఉన్న పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగ వార్షిక వృద్ధిరేటును ఎంతగా నిర్ణయించారు?

1) 9%　2) 7.2%　3) 6%　4) 4.1%

**118.** బ్రిటిష్ కాలంలో అమల్లో ఉన్న ఏ పన్ను విధానం సుంకర్లను భూ యజమానులుగా, భూ యజమానులను కౌలుదారులుగా మార్చింది?

1) మహల్వారీ పద్ధతి　2) రైత్వారీ పద్ధతి

3) శాశ్వత శిస్తు పద్ధతి　4) కౌలు పద్ధతి

**119.** కింది ఏ పన్ను విధానంలో రైతులకు భూమిపై యాజమాన్య హక్కులు ఉన్నాయి?

1) రైత్వారీ పద్ధతి　2) జమిందారీ పద్ధతి

3) మహల్వారీ పద్ధతి　4) ఏదీకాదు

**120.** భారతదేశ వ్యవసాయ శ్రామికుల లక్షణం ఏమిటి?

ఎ) అల్ప సాంఘిక హోదా
బి) అసంఘటిత శ్రామికులు
సి) మహిళా శ్రామికుల పట్ల వివక్ష
డి) రుతు సంబంధ ఉద్యోగిత

1) డి మాత్రమే 2) ఎ, డి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**121.** IR8, 1001, 1010, జయ, పద్మ లాంటి పేరున్న విత్తనాలు ఏ పంటకు సంబంధించినవి?

1) గోధుమ 2) చెరకు 3) వరి 4) పత్తి

**122.** వీటిని జతపరచండి

1. రెడ్ రెవల్యూషన్ ( ) ఎ) సుగంధ ద్రవ్యాలు
2. గోల్డెన్ రెవల్యూషన్ ( ) బి) టమాటాలు
3. బ్లాక్ రెవల్యూషన్ ( ) సి) పండ్లు
4. సిల్వర్ రెవల్యూషన్ ( ) డి) గుడ్లు

ఇ) బంగాళదుంపలు
ఎఫ్) రొయ్యలు
జి) క్రూడ్ ఆయిల్

1) 1-ఎఫ్, 2-ఇ, 3-ఎ, 4-డి
2) 1-బి, 2-సి, 3-జి, 4-డి
3) 1-జి, 2-ఎ, 3-ఇ, 4-ఎఫ్
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-జి

**123.** భారతదేశంలో విత్తం–నీరు–ఎరువు విధానాన్ని అవలంబించిన ప్రధాని?

1) జవహర్ లాల్ నెహ్రూ 2) లాల్ బహదూర్ శాస్త్రి 3) ఇందిరా గాంధీ 4) మన్మోహన్ సింగ్

**124.** భారతదేశంలో రెండో హరిత విప్లవానికి పిలుపు ఇచ్చినవారు

1) నరేంద్ర మోదీ 2) మన్మోహన్ సింగ్ 3) వాజ్ పేయీ 4) అబ్దుల్ కలాం

**125.** రెండో హరిత విప్లవంలో ఎవరికి ఆదాయ భద్రత కల్పించాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

1) సన్నకారు రైతులు
2) ఉపాంత రైతులు
3) మధ్య తరహా రైతులు
4) సన్నకారు రైతులు, ఉపాంత రైతులు

**126.** కింది బ్యాంకుల్లో ఒకటి 2014 – 15కు సంబంధించి వ్యవసాయ రంగానికి 71.34% రుణాలు మంజూరు చేసింది. అయితే ఆ బ్యాంకును గుర్తించండి.

1) వాణిజ్య బ్యాంకు
2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు
3) సహకార బ్యాంకు
4) జనరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**127.** 'నాబార్డు' ఆగస్టు, 1998న 'కిసాన్ క్రెడిట్' పథకాన్ని రైతుల సౌలభ్యం కోసం ప్రవేశపెట్టింది. అయితే కిసాన్ క్రెడిట్ కార్డుకు సంబంధించి వీటిలో సరైన సమాధానం?

ఎ) కిసాన్ క్రెడిట్ కార్డు ప్రవేశపెట్టిన మొదటి బ్యాంకు ఆంధ్రా బ్యాంకు.
బి) కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్ప, మధ్య, దీర్ఘకాల రుణాలు మంజూరు చేస్తారు.
సి) కార్డుల చెల్లుబడి కాలం మూడేళ్లు.
డి) రూ. 500 పైబడి రుణాలు పొందేవారు మాత్రమే కార్డు పొందడానికి అర్హులు.
ఇ) కార్డుకు సంబంధించి వడ్డీరేటును రిజర్వు బ్యాంకు నిర్ణయిస్తుంది.

1) ఎ, ఇ 2) బి, ఇ 3) ఎ, సి, డి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

**128.** భారతదేశంలో స్వల్పకాలంలో రుణం కింద రైతులు 3 లక్షల వరకు పంట రుణాన్ని 7% వార్షిక వడ్డీతో పొందవచ్చు. అయితే ఈ వడ్డీరేటు పంట రుణాలు సక్రమంగా చెల్లించే రైతులకు 2015 – 16లో ఎంత శాతానికి తగ్గించారు?

1) 4%  2) 6%  3) 5%  4) 3%

**129.** భారత ప్రభుత్వం వ్యవసాయ రుణ పంపిణీ ప్రవాహాన్ని పెంచేందుకు 2015 – 16 ఆర్థిక సంవత్సరంలో పరపతి లక్ష్యాన్ని రూ. 8,50,000 కోట్లుగా నిర్ణయించింది. అయితే ఈ పరపతి లక్ష్యానికి సంబంధించి మీ భావన ఏమిటి?

1) గతం కంటే రుణ పంపిణీ పెరిగింది

2) గతం కంటే రుణ పంపిణీ తగ్గింది

3) గతంతో పోల్చినప్పుడు ఏ మార్పు లేదు

4) ఏదీకాదు

**130.** భారత ప్రభుత్వం 2016 – 17 బడ్జెట్‌లో వ్యవసాయ రుణాలపై వడ్డీ భారం నుంచి రైతులకు ఉపశమనం కలిగించడానికి సుమారు ఎంత మొత్తాన్ని కేటాయించింది.

1) రూ. 1 లక్ష 20 వేల కోట్లు  2) రూ. 3 లక్షల 50 కోట్లు

3) రూ. 15 వేల కోట్లు  4) రూ. 5 లక్షల కోట్లు

**131.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో పనిలో పాల్గొనేవారి శాతం

1) 29.8%  2) 39.8%  3) 49.8%  4) 59.8%

**132.** పని భాగస్వామ్యం అధికంగా ఉన్న రాష్ట్రం?

1) మహారాష్ట్ర  2) హిమాచల్‌ప్రదేశ్  3) పంజాబ్  4) కేరళ

**133.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో పనిచేసే కార్మికుల సంఖ్య (మిలియన్లలో)?

1) 381.7  2) 481.7  3) 581.7  4) 681.7

**134.** మహిళల్లో పని భాగస్వామ్యం రేటు అధికంగా ఉన్న రాష్ట్రం?

1) పంజాబ్  2) హిమాచల్‌ప్రదేశ్  3) మణిపూర్  4) కేరళ

**135.** కింది వాక్యాల్లో సరికానిది?

1) దేశంలో 2001 – 2011 మధ్య పని భాగస్వామ్య రేటు కొద్దిగా పెరిగింది.

2) 2001 – 2011 మధ్య పని భాగస్వామ్య రేటు పురుషుల్లో పెరిగింది.

3) 2001 – 2011 మధ్య పని భాగస్వామ్య రేటు స్త్రీలలో కూడా పెరిగింది.

4) పని భాగస్వామ్య రేటు పట్టణాల కంటే గ్రామాల్లో అధికంగా ఉంది.

**136.** రైతులకు అప్పులివ్వడానికి సహకార రుణ సంఘాలు స్థాపించినవారు?

1) లార్డ్ కర్జన్  2) కారన్ వాలిస్  3) డల్హౌసీ  4) లార్డ్ డఫ్రిన్

**137.** భారతదేశంలో ప్రభుత్వ రంగంలో స్థాపించిన తొలి ఉక్కు కర్మాగారం

1) TISCO  2) VISCO  3) HSL  4) SAIL

**138.** 'వలస వ్యవస్థ'లో పాలనాధికారం ఉన్నవారి ముఖ్య లక్ష్యం?

1) ఎగుమతుల ద్వారా ఆర్థికాభివృద్ధి, దిగుమతుల ద్వారా ముడి పదార్థాలు పొందడం

2) అధిక తయారీ వస్తువుల దిగుమతి

3) అధిక ముడి పదార్థాల ఎగుమతి

4) అధిక నూతన సాంకేతిక పరిజ్ఞాన దిగుమతి

**139.** లార్డ్ కర్జన్ పంజాబ్ భూమి అన్యాక్రాంతి చట్టం (1900) చేశారు. ఇది రైతులకు ఏవిధంగా ఉపయోగపడింది?

1) వడ్డీ వ్యాపారుల భూములు రైతులు ఆక్రమించకుండా కాపాడింది.

2) రైతుల భూములు వడ్డీ వ్యాపారులు ఆక్రమించకుండా కాపాడింది.

3) రైతులను పన్నులు కట్టకుండా చేసింది.

4) పైవన్నీ

**140.** దాదాభాయ్ నౌరోజీ తన ప్రసిద్ధ గ్రంథం 'ది పావర్టీ అండ్ ది అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా'లో పేర్కొన్న 'డ్రెయిన్ సిద్ధాంతం' భావన ఏమిటి?

1) ఇంగ్లండ్ నుంచి భారత్‌కు పెట్టుబడులు ఎక్కువగా రావడం

2) భారత్ నుంచి ఎక్కువ మంది ఉపాధికి ఇంగ్లండ్ వలస వెళ్లడం

3) భారత్ సంపద ఏకోన్ముఖంగా బ్రిటన్‌కు తరలివెళ్లడం

4) భారత్‌లో బ్రిటిషర్లు అనుసరించిన వ్యవసాయ విధానం

**141.** భారత ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల్లో విభజన దృష్ట్యా భిన్నమైంది?

1) వ్యవసాయం 2) పశుపోషణ 3) చేపలు 4) కార్యాలయాలు

**142.** కిందివారిలో గోల్డ్ కాలర్ వృత్తికి చెందనివారు?

1) ఇంజినీర్లు 2) న్యాయవాదులు

3) వైద్యులు 4) ఫొటో ఫిల్మ్ వర్కర్లు

**143.** అత్యధిక WPR (Work Participation Rate) ఉన్న రాష్ట్రం?

1) హిమాచల్‌ప్రదేశ్ 2) సిక్కిం 3) నాగాలాండ్ 4) బిహార్

**144.** "వృత్తుల వారి వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది" అని పేర్కొన్నవారు?

1) కాలిన్ క్లార్క్ 2) ఎ.జి.బి.సెషర్ 3) స్కార్లెట్ కాలర్ 4) ఘుర్యే

**145.** భారతదేశంలో అనాదిగా వృత్తి ఎంపికపై దేని ప్రభావం ఉంది?

1) కులం 2) వయసు 3) దేహదారుఢ్యం 4) అందం

**146.** మొదట ప్రణాళిక మొత్తం వ్యయం రూ.1960 కోట్లు. అయితే వివిధ రంగాలకు కేటాయింపులు జతపరచండి.

1) వ్యవసాయం ఎ) 31%

2) పరిశ్రమలు బి) 6%

3) రవాణా, కమ్యూనికేషన్ సి) 22%

4) సామాజిక సేవలు, శాస్త్ర సాంకేతికత డి) 27%

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి 4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**147.** ప్రణాళిక సంఘం స్థానంలో నీతి ఆయోగ్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది.

1) 2014, జనవరి 1 2) 2016, జనవరి 1 3) 2015, జనవరి 1 4) 2015, ఆగస్టు 1

**148.** మొదటి ప్రణాళిక కాలంలో ఎంత శాతం ధరలు తగ్గాయి?

1) 13% 2) 10% 3) 15% 4) 18%

**149.** మొదటి పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ నిధులు దేనికి కేటాయించారు?

1) వ్యవసాయం
2) నీటిపారుదల
3) పరిశ్రమలు
4) వ్యవసాయం, నీటిపారుదల

**150.** "Operation Flood" ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభమైంది

1) 4వ
2) 5వ
3) 6వ
4) 7వ

# సమాధానాలు

1-3; 2-3; 3-1; 4-3; 5-2; 6-3; 7-2; 8-3; 9-2; 10-2; 11-4; 12-3; 13-1; 14-4; 15-3; 16-3; 17-1; 18-3; 19-3; 20-1; 21-3; 22-2; 23-2; 24-1; 25-4; 26-1; 27-3; 28-3; 29-4; 30-3; 31-3; 32-4; 33-3; 34-4; 35-1; 36-2; 37-2; 38-3; 39-2; 40-4; 41-1; 42-2; 43-1; 44-4; 45-4; 46-1; 47-3; 48-2; 49-1; 50-4; 51-3; 52-1; 53-2; 54-4; 55-4; 56-3; 57-4; 58-3; 59-4; 60-1; 61-1; 62-3; 63-1; 64-4; 65-1; 66-1; 67-1; 68-2; 69-3; 70-4; 71-1; 72-4; 73-2; 74-3; 75-2; 76-4; 77-3; 78-3; 79-4; 80-3; 81-4; 82-2; 83-4; 84-2; 85-2; 86-4; 87-3; 88-2; 89-4; 90-3; 91-4; 92-3; 93-2; 94-1; 95-3; 96-2; 97-3; 98-1; 99-2; 100-1; 101-1; 102-2; 103-4; 104-2; 105-2; 106-1; 107-3; 108-4; 109-4; 110-3; 111-2; 112-2; 113-4; 114-4; 115-3; 116-2; 117-4; 118-3; 119-1; 120-4; 121-3; 122-2; 123-3; 124-2; 125-4; 126-1; 127-3; 128-1; 129-1; 130-3; 131-2; 132-2; 133-2; 134-2; 135-3; 136-1; 137-2; 138-1; 139-2; 140-3; 141-4; 142-4; 143-1; 144-1; 145-1; 146-3; 147-3; 148-1; 149-4; 150-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net